www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
గురువారం 27, జూన్ 2024 పేజీలు : 4

## మంచిర్యాల - వరంగల్ గ్రీన్ ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి భూ సేకరణ అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు



- అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్
- భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

2లో..

**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** మంచిర్యాల -వరంగల్ మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

# యువత యాంటీ డ్రగ్స్ వారియర్‌గా నిలవాలి

- భవిష్యత్ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి భవిష్యత్ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని, అది చాప క్రింద నీరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తత చాలా కీలకమని అన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని ఆయన అన్నారు. మత్తు పదార్థాల రవాణా, సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందని, రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి మిగతా2 లో..



## పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి రోజు చెత్త సేకరణ జరిగేలా కార్యాచరణ రూపకల్పన
- పారశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రజాసంచార ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలి
- రామగుండం కార్పోరేషన్ పరిధిలో పారిశుధ్యం, అభివృద్ధి పనులు, మెప్మా కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** రామగుండం పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రామగుండం కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు, మెప్మా కార్యకలాపాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంభందిత అధికారులతో సమీక్షించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, అందుబాటు లో ఉన్న ఆటోల సంఖ్య, తదితర అంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ప్రతిరోజు మిగతా2 లో..

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- అందరికీ వైద్యం అందుబాటులో ఉండేలా ఆసుపత్రి యాజమాన్యం చొరవ తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ఆసుపత్రిలో ప్రజలకి అవసమైన అన్ని వ్యాధులకి చికిత్స నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.ఇందులో భాగంగా ఆసుపత్రిలోని మెయిల్ సర్జికల్ వర్డ్ రేడియాలజీ హమ్ క్యాజువాలిటీ డి ఈ ఐ సి డయాలసిస్ ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని మిగతా2 లో..

## 5 వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

- మంత్రి పొంగులేటి చొరవతో ఈనెల 28న మెగా జాబ్ మేళా
- 60 కంపెనీల తరఫున కూసుమంచిలో నిర్వహణకు కసరత్తు..

2లో..

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం:** ఉన్నత విద్యను అభ్యసించి కొలువులు రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. వారికి కొలువుల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నారు. గతంలో టీజీఎస్టీఈపీ చైర్మన్ కు మంత్రి లేఖ రాసి ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించగా.. స్పందించిన సంస్థ భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధమైంది. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో.. ఈ నెల 28వ తేదీన కూసుమంచిలోని బీవీ.రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. ఇందుకోసం 60కు పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై.. 5,000మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పించనున్నారు.



# యువత యాంటీ డ్రగ్స్ వారియర్‌గా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

వినియోగంతో జరిగే అనర్థాలపై వివిధ శాఖల సమన్వయంతో పోలీసుశాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని ఆయన తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 8712671111 ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. గడచిన ఆరేళ్ళలో 204 కేసుల్లో 265 మందిని అరెస్ట్ చేసి రూ. 11 కోట్ల విలువ చేసే 9008 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గంజాయి మత్తుకు అలవాటు పడిన 165 మందికి సైకాలజిస్ట్ ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని



రక్షించేందుకు, మాదకద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు తమవంతు సహకారం అందించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వైరా, కల్లూరు, ఖమ్మం రూరల్ డివిజన్ ఏసీపీ అధికారులు, అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఎస్.హెచ్.ఓ. ల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతను, విద్యార్థులను, స్థానిక పౌరులను చైతన్య పరుస్తూ అవగాహన ర్యాలీ లు నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రామ్ గోపాల్ రెడ్డి , అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు భాను ప్రకాశ్ , శ్రీహరి, రమేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ వారి ఆధ్వర్యంలో నిషేధిత మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జూన్ 26/ అక్షరం న్యూస్: నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి నిర్వీర్యం అవకుండా మంచి లక్షణాలతో కలిగి ఉండాలని దమ్మపేట ఎస్సై కిషోర్ కుమార్ రెడ్డి మరియు అశ్వరావుపేట సిఐ జితేందర్ రెడ్డి, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతోమండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకుఅలవాటు పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం దమ్మపేట ఎస్ఐ కిషోర్ కుమార్ రెడ్డి, అసరా పేట సిఐ జితేందర్ రెడ్డిమాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు , మరియు తల్లిదండ్రులు బోధించే ప్రతి మంచి విషయాన్ని పాటించి దేశానికి ఆదర్శప్రాయంగా నిలవాలని వారు సూచించారు. ముఖ్యంగా యువతకు, విద్యార్థిని విద్యార్థులకుతమ లక్ష్యసాధనలో ఎటువంటి ఆటంకం వాటిల్లిన ఏ సమయంలోనైనా తెలియజేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)



వార్డులలో వివిధ విభాగాలలోని అవుట్ పేషేంట్, ఇన్ పేషేంట్ వార్డులలో, ఆరోగ్య శ్రీ వార్డులలో ఎన్ని బెడ్స్ ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు అవసరాలకి అందుబాటులో అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అన్నార ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల సిబ్బంది హాజరు క్రమశిక్షణ సమయపాలన పాటించాలని ఆస్పత్రి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్యం అందించాలని, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా కావాల్సిన అత్యవసర మందులు, వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావాల్సిన పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి వెంకట్ రాములు, ఆర్ఎంఓ డాక్టర్ బి జగదీశ్వర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం..

- భావితరాలకు భవిష్యత్తుని అందిద్దాం.
- డ్రగ్స్ నిర్మూలనకోసం ప్రతి ఒక్కరు పోరాటంలో భాగస్వామ్యం కావాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 26 (అక్షరం న్యూస్): డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని డ్రగ్స్ నిర్మూలం కోసం ప్రతి ఒక్కరు పోరాటంలో భాగస్వామ్యం కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత విద్యార్థులతో కలిసి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా గాంధీ చౌక్ మీదుగా తిరిగి కళాశాల గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ రూపొందించిన ప్లేకార్డులు, కళాశాల మైదానంలో ఐఎం అంటి పోల్డర్ డ్రగ్ పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరిని ఆకట్టుకున్నాయని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని అన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటంలో యువత, ప్రజలు పోలీసువారికి సహకరించటంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కొరకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ర్యాలీలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం ర్యాలీ కి వచ్చిన విద్యార్థులతో నేను మాదకద్రవ్యాల అక్రమ




రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగ్యస్వామి అవుతానని, డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిమాణాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మిన, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ లు రఘుపతి, మాధుకర్, ప్రవీణ్ కుమార్, ఆర్ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ,పోలీస్ సిబ్బంది, పలు పాఠశాలల, కళాశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

రామగుండం కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని, దీనికి అవసరమైన మేర వాహనాలు, సిబ్బందిని సమకూర్చుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పట్టణంలో జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, మార్కెట్ లను శుభ్రం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని అన్నారు.రామగుండం కార్పొరేషన్ ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, వంద శాతం ఆస్తి పన్ను వసూలు, ఇతర ఆదాయం సమకూర్చు కోవడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. రామగుండం పట్టణంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రాధాన్యత ప్రకారం పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రామగుండం పట్టణంలో ఉన్న మెప్మా అధికారులు, మహిళా సంఘాలతో కలెక్టర్ సమావేశమై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు తెలుసుకొని, పట్టణంలో పాఠశాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అన్నారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో పాఠశాల పెయింటింగ్ బృందాలు పట్టణానికి చేరుకుంటాయని, పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తిచేసి పెయింటింగ్ వేయడానికి సన్నద్ధం చేయాలని, అవసరమైన చోట అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు సంబంధిత అధికారులను సంప్రదించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. రామగుండం పట్టణంలో రైల్వే స్టేషన్,బస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో మహిళా సంఘాల ద్వారా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, బ్యాంకర్లను సంప్రదించి బ్యాంకు లింకేజీ ద్వారా క్యాంటీన్లు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ బి.అనిల్ కుమార్, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 5 వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)



7వ తరగతి నుంచి మొదలు.. 10వ తరగతి, ఇంటర్మీడియట్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీ టెక్, ఎం టెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ విద్యార్హత వరకు వారి స్థాయిలో తగిన కొలువులు చూపనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని సంస్థ పేర్కొంది.

**విభిన్న రంగాల్లో... అనేక అవకాశాలు..**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో డ్రైవర్ మొదలు.. ప్రతిష్టాత్మక కంపెనీల్లో అనేక ఉద్యోగాలు లభించనున్నాయి. ఫార్మా కంపెనీలు, ఐటీ విభాగం, మార్కెటింగ్ తదితర రంగాల్లో అభ్యర్థుల అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వనున్నారు. ఇంత భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతుండడంతో.. నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు మంత్రి పొంగులేటి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంచిర్యాల - వరంగల్ గ్రీన్ ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి భూ సేకరణ అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి మంచిర్యాల- వరంగల్ మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి పెద్దపల్లి జిల్లాలో 204.46 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా, ముందస్తుగా ఫిబ్రవరి 23, 2024 న 152.26 హెక్టార్ల భూమి నోటిఫై చేసి పబ్లిక్ నోటీస్ 1 జారీ చేశామని, 60 రోజుల గడువు ముగిసిన తర్వాత మే 8, 2024 న పబ్లిక్ నోటీస్ 2 విడుదల చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. మంచిర్యాల -వరంగల్ మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణం కారణంగా చెట్లు, బావులు, మొదలగు ఆస్తులు నష్టపోతున్నామని, నష్టపరిహారం చెల్లించాలని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్.,ఆర్.అండ్ బి., సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి..

**- ప్రతి అంశాన్ని భారతీయులు తెలుసుకోవాలి...!! జిఎం..ఎస్ వెంకటేశ్వర్లు**



**జ్యోతి నగర్ జూన్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని సింగరేణి రెస్క్యూ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం ఎన్టీపీసీ లో స్మార్ట్ టీం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సహజ సంపద ప్రతి ఒక్కరికి సమానంగా లభించాలని, ఆకలి, పేదరికం,వివక్ష లేకుండా ప్రజలందరూ జీవించాలని అంబేద్కర్ ఆకాంక్షించినట్లు ఆయన పేర్కొన్నారు. అసమానతలను రూపుమాపడానికి రాజకీయ అధికారం కాకుండా రాజ్యాధికారం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన స్వేచ్ఛ, సమానత అందరికీ లభించేలాగా పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలను కులమతాలుగా విభజించి విద్వేషాన్ని కల్పించడం తప్పుడు పద్ధతిగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లును సభికులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వివిధ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంఘాల నాయకులు ముక్క సుదర్శన్, మాదాసి రామమూర్తి, కాసర్ల వెంకటస్వామి, పులి మోహన్, డిటిఎఫ్ శ్యామ్, అందుగుల రాజేశం, లక్ష్మణ్, రాజు, అంజయ్య, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై పోలీస్ కొరడా..

**- ఒకే రోజు అక్రమంగా ఇసుక తరలిస్తున్న 12 మందిపై కేసు నమోదు..**

**- 2024 సంవత్సరంలో జిల్లాలో అక్రమ ఇసుక రవాణాకు పాలపడుతున్న 163 మందిపై కేసులు నమోదు చేసి 161 వాహనాలు సీజ్ చేయడం జరిగింది.**

**- తరచు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వాహనాల జప్తు కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ అప్పజెప్పడం జరుగుతుంది.**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 26 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వాహనాలను గుర్తించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరుగుతుంది అని ,అక్రమ ఇసుక రవాణాలో రెండు సార్ల కన్నా ఎక్కువ సార్లు వాహనాలు పట్టుపడితే అట్టి వాహనాల జప్తు కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ సిరిసిల్ల కి అప్పజెప్పడం జరిగుతుందన్నారు.అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ వారు అట్టి వాహనాలను కోర్టులో హాజరు పర్చగా అట్టి వాహనాలను కోర్ట్ జప్తు చేసి అట్టి వాహనాల మీద కోర్ట్ కఠిన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ ఎస్పీ మాట్లాడారు. వ్యవసాయ పనులు నిమిత్తం సబ్సిడీలో తీసుకున్న ట్రాక్టర్ లు వ్యవసాయ పనులు మినహా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ పట్టుబడితే అట్టి ట్రాక్టర్లు సీజ్ చేసి వాటియెక్క సబ్సిడీ రద్దు చేయుటకోసం సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై తరచు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుదన్నారు. జిల్లాలో 2024 సంవత్సరంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై 163 మందిపై కేసులు నమోదు చేసి 161 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని, తరచు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై 14 కేసులల్లో 21 మందిని రిమాండ్ చేయడం జరిగిందని, అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొని,ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని ఇసుక రవాణానాకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం ఉన్న వ్యక్తుల పై చర్యలు తప్పవని హెచ్చరించరు.ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## తల్లాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు ర్యాలీ





**- రెడ్డిగూడెంలో 2 కే రన్ ర్యాలీని ప్రారంభించిన తల్లాడ ఎస్సై బి.కొండలరావు**



**ఖమ్మం/తల్లాడ జూన్ 26 ( అక్షరంన్యూస్) తల్లాడ:** మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి భవిష్యత్తు నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఖమ్మం సిపి సునీల్ దత్ ఆదేశం మేరకు తల్లాడ ఎస్సై బి.కొండలరావు ఆధ్వర్యంలో బుధవారం రెడ్డిగూడెం క్రీస్తు కాలేజీ నుంచి తల్లాడ ప్రభుత్వ పాఠశాల వరకు 2కే రన్,ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లాడ రింగ్ సెంటర్లో స్టూడెంట్స్ తో మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.కొండలరావు మాట్లాడుతూ యువత మేలుకొని మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యువత యొక్క భవిష్యత్తును మెరుగుపరచు కోవాలన్నారు.. మత్తు అనే మహమ్మారి నుండి కాపాడేందుకు ప్రజలు భాగస్వామిలు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ జీవితాన్నే నాశనం చేయడంతో పాటు భవిష్యత్తు లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని విజ్ఞప్తి చేశారు. మాదగద్రవ్యాల వినియోగం అన్నిటికంటే భయంకరమైన వ్యాధిని అది చాప కింద నీరులా వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల రవాణా సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనేదే ఇప్పటి కార్యచరణ చట్టం చేసి అమలు చేస్తుందని రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనార్థాలను వివిధ శాఖ సమన్వయంతో పోలీసు శాఖ ప్రజల అవగాహన కల్పిస్తుందని, గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 87126 71111 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారాన్ని ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, ఎండిఓ చంద్రమౌళి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ హై స్కూల్ హెచ్ ఎం, టీచర్స్, క్రీస్తు జ్యోతి జూనియర్ కాలేజ్ ఫాదర్ థామస్, కే ఎస్ ఎం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు , పోలీస్ సిబ్బంది బాలాజీ, రంజిత్, ఆంజనేయులు, మురళి, రాము, కృష్ణ, రాంబాబు, చిన్నారావు, యువజన కాంగ్రెస్ నాయకుడు ఎర్రి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్, బిల్లుపాడు కాంగ్రెస్ నాయకులు సామినేని రామప్పరావు,షేక్ జమాల్, రవీంద్ర, విద్యార్థులు పలు పార్టీ సంఘాల నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బండివార్ గోవింద్ సహకారం



**మద్నూర్ / జూన్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ కేంద్రానికి చెందిన బండివార్ గోవింద్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 74 విద్యార్థులకు నోట్స్ బుక్ లు అందజేయడం జరిగింది. బుధవారం రోజున రథం గల్లీ, పోచమ్మ గల్లీ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తో పాటు అంగన్వాడీ కేంద్రంలో విద్యా నేర్చుకుంటున్న విద్యార్థులకు గోవింద్ నోట్ బుక్స్, పెన్నులు, పలుకలు, విద్యార్థులకు విద్యా పరంగా అవసరమగు వస్తువులు అందజేయడం జరిగింది. ఆయా పాఠశాలలో మద్నూర్ పోలీస్ స్టేషన్ లొ గోవింద్ హెూం గార్డు గా విధులు నిర్వహిస్తున్నాడు. ఏ. ఎస్సై సుధాకర్, జంధార్ సాయన్న చేతుల ద్వారా పేదింటి విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా ఏర్పడే విధంగా తన వంతు సహకారం అందించడం జరుగుతుంది. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు క్రమ శిక్షణకు అనుగుణంగా విద్యా నేరవాలని కోరారు. ఇంటికి వెళ్లినంక బయట ఆటలు ఆడకుండా హెూమ్ వర్క్ ప్రతి రోజు పూర్తి చేసుకొని మంచిగా చదివి జ్ఞాన వంతులు కావాలని కోరారు. ఉన్నత విద్యలు చదివి కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఆదర్శ ఉపాధ్యాయులు, ఉన్నత ఉద్యోగాలు పొంది తల్లిదండ్రుల పేరు ప్రాఖ్యతలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లొ ఏ. ఎస్సై సుధాకర్, జంధార్ సాయన్న, గోవింద్ బండివార్ (హెూం గార్డు ) , ఉపాధ్యాయులు సునీల్, శివరాం, సురేష్, సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీల అమలుకు ఎంతకాలం ప్రజలు ఎదురుచూస్తారు...?



**కోహెడ/సిద్దిపేట,జూన్ 26(అక్షరం న్యూస్):** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇస్తానని చెప్పి ఇంటింటికి పంచిన గ్యారెంటీ కార్డుల అమలుకు ఇంకా ఎంతకాలం ప్రజలు ఎదురు చూస్తారని బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం ప్రశ్నించారు.ఆరు గ్యారెంటీ కార్డులలో పొందుపరిచినదాంట్లోని రెండు యువన్యాయం నారీన్యాయం అమలు ఎప్పుడు?యువ న్యాయం క్రింద 1.లక్ష వేతనం ఏమైంది? చదువుకున్న యువతకు ఖచ్చితమైన మొదటి ఉద్యోగం ఎప్పుడు? యువకాంతి యువతకోసం 5000/- వేల.కోట్లతో కొత్త స్టార్టఫ్ ఫండ్ ఏర్పాటు ఎప్పుడు చేస్తారు.మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి సంవత్సరం పేదింటిలోని ఒక మహిళకు 1.లక్ష సాయం నారీ న్యాయం నోచుకోవడానికి ఇంకెన్నాళ్లు పడుతుంది? 18.సంవత్సరాలు దాటినా మహిళకు 2500/- రూ"లు ఇస్తానని చెప్పిన మాట ఎప్పుడు నిలబెట్టుకొంటారు మహిళలకు చట్టపరమైన హక్కులు మరియు ప్రభుత్వ పథకాల గురించి తెలియజేసేందుకు ప్రతి గ్రామంలో అధికార మైత్రీ నియామకాలు ఎప్పుడు జరుగుతుందికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7.నెలలు గడుస్తున్నా నేటికి గ్యారెంటీ కార్డులలోని ప్రజలను ఆకర్షించేలా చేసిన కొత్త ప్రభుత్వ పథకాల పాలసీ అమలు నేటికి నోచుకోకపోవడం దానికి కనీసం అంకురార్పణ జరగకపోవడం ప్రజలు ఎదురుచూసేలా చేస్తుందని త్వరగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

